నమస్తే తెలంగాణ
నిజామాబాద్
10 | నిజామాబాద్, సోమవారం 7 ఏప్రిల్ 2025 | NIZAMABAD

శిరస్త్రాణంపై నిర్లక్ష్యం!

- హెల్మెట్ ధారణపై త్వరలో పోలీసుల స్పెషల్ డ్రైవ్
- ప్రతి ద్విచక్రవాహనదారుడు ధరించేలా అవగాహన
- మార్కెట్‌లో జోరుగా నకిలీ హెల్మెట్ల విక్రయాలు
- తనిఖీలు చేపడితే బయటపడే అవకాశాలు
- జిల్లాలో అందుబాటులో లేని నాణ్యత ఉన్న శిరస్త్రాణాలు

ఉమ్మడి జిల్లాలో తరచూ ఏదో ఒక చోట రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. వాహనాలు ఢీకొని, తలకు బలమైన గాయాలై మృత్యువాత పడుతున్నారు. వీరు హెల్మెట్ ధరించి ఉంటే ప్రాణ నష్టం తప్పేది. ఈ విషయంపై ద్విచక్రవాహనదారులకు అవగాహన ఉన్నా ..హెల్మెట్ ధరించడంపై నిర్లక్ష్యం వహిస్తున్నారు. ప్రమాదం జరిగితే తప్ప హెల్మెట్ ఎంత ముఖ్యమో తెలిసి రావడంలేదు. ఈ నేపథ్యంలో నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్‌లో హెల్మెట్‌ధారణ కోసం ప్రత్యేక డ్రైవ్ చేపట్టనున్నారు. సీపీగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత వి.సాయి చైతన్య ఈ అంశంపై ప్రత్యేక దృష్టి సారించనున్నారు. ఇప్పటికే మైనర్లు వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకోవాలని నిర్ణయం తీసుకున్నారు. హెల్మెట్ వాడకాన్ని కచ్చితంగా అమలుచేయడంతోపాటు నాణ్యమైన హెల్మెట్లు మాత్రమే వాడాలంటూ పోలీసులు సూచిస్తున్నారు.

–నిజామాబాద్, ఏప్రిల్ 6 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)

శిరస్త్రాణం ధరించే వాహనదారులకు జరిమానా విధించేందుకు పోలీసులు సిద్ధమవుతున్నారు. రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా గ్రామాల్లో హెల్మెట్ వాడకంపై అవగాహన కల్పిస్తున్నప్పటికీ వాహనదారుల్లో మార్పు కనిపించడంలేదు. హెల్మెట్ ఉన్నా ధరించకుండా ప్రయాణాలు చేస్తూ ప్రమాదాల బారిన పడుతున్నారు. ఇలా ఉమ్మడి జిల్లాలో రోడ్డు ప్రమాదాల్లో తలకు బలమైన గాయాలై మృతి చెందిన ఘటనలు అనేకం ఉన్నాయి. ఈ నేపథ్యంలో హెల్మెట్‌ను తప్పనిసరి చేస్తూ, ప్రతి ఒక్కరూ ధరించేలా పోలీసు శాఖ చర్యలు తీసుకోనున్నది. పోలీసుల నిర్ణయాన్ని ప్రజలంతా స్వాగతిస్తున్నప్పటికీ ప్రస్తుతం మార్కెట్లో నాణ్యమైన హెల్మెట్లు అందుబాటులో లేవు. బొటాబొటిగా ఉన్న దుకాణాల్లో కనీస ప్రమాణాలు పాటించనివే ఎక్కువగా విక్రయిస్తున్నారు. ఐఎస్ఐ మార్క్ ఉన్న హెల్మెట్లు కనిపిస్తున్నప్పటికీ అవన్నీ ఫేక్ ముద్రణతో తయారు చేసినట్లుగా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. హెల్మెట్ కోసం రూ.వెయ్యి వరకు వెచ్చించే వాహనాదారులకు విక్రయదారులు కుచ్చుటోపి పెడుతున్నారు. నకిలీ హెల్మెట్ పేరుతో త్వరలో పోలీసులు డ్రైవ్ కొనసాగించే అవకాశాలు ఉండడంతో ఏది నకిలీ .. ఏది ఒరిజినల్ హెల్మెట్ అనేది ఎలా తెలుసుకోవాలో తెలియక సామాన్యులు తలలు పట్టుకుంటున్నారు. మార్కెట్లో నాణ్యమైన హెల్మెట్లు అందుబాటులోకి తీసుకురావడంతోపాటు నకిలీ హెల్మెట్ల విక్రయదారులను నిరోధించాలని పోలీసులను ప్రజలు కోరుతున్నారు.

కరీంనగర్ సిద్ధాంతం పాటించరా?

గతంలో కరీంనగర్‌లో సీపీగా కమలాసన్ రెడ్డి సుదీర్ఘ కాలం పని చేశారు. హెల్మెట్ వినియోగంపై డ్రైవ్ నిర్వహించి ప్రజల్లో అవగాహన కల్పించారు. హెల్మెట్ ధరించని వారిని పట్టుకుని కలిగే నష్టాన్ని వివరించారు. నకిలీ హెల్మెట్లను పట్టుకుని స్వయంగా ధ్వంసం చేశారు. పోలీసుల భయంతో పైపై హెల్మెట్లను ధరిస్తే వాటిని అనుమతించలేదు. ఇలా ఒకటికి పదిసార్లు రోడ్డుపైకి వచ్చి సీపీగా కమలాసన్ రెడ్డి చేసిన కృషితో రాష్ట్రంలోనే హెల్మెట్ వాడకం లో కరీంనగర్ జిల్లా ప్రశంసలు అందుకున్న ది. నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్‌లో గతేడాది ఆగస్టు 15 నుంచి హెల్మెట్ డ్రైవ్ కచ్చితంగా అమలు చేస్తామంటూ అప్పటి సీపీ కల్మేశ్వర్ ఆదేశాలిచ్చారు. కానీ ఇది అమలుకాలేదు. పోలీసులే హెల్మెట్ వాడకాన్ని సీరియస్‌గా తీసుకోకపోవడంతో గత సీపీ ఆదేశాలు బుట్ట దాఖలయ్యాయి. గత్యంతరం లేక హెల్మెట్ ధారణను మధ్యలోనే నిలిపేసి పైపైనే జరిమానా విధించి చేతులు ఎత్తేశారు. హెల్మెట్ డ్రైవ్‌ను కేవలం ట్రాఫిక్ విభాగానికే పరిమితం చేయడంతో ప్రతిసారి ఈ కార్యక్రమం నీరుగారిపోతున్నది. వీఐపీ టూర్లు, ట్రాఫిక్ ఇబ్బందులను సరిచేయడానికే ట్రాఫిక్ పోలీసులకు సమయం సరిపోకపోవడంతో శిరస్త్రాణంపై దృష్టి పెట్టడం కత్తిమీద సాములా మారింది. ప్రజల్లో మార్పు కోసం చేపట్టే ఈ కార్యక్రమాన్ని తూతూ మంత్రంగా మార్చకూడదంటూ ప్రజల నుంచి డిమాండ్లు వినిపిస్తున్నాయి. ఐఎస్ఐ మార్క్‌తో కూడిన నాణ్యమైన హెల్మెట్లు అందుబాటులోకి తీసుకు రావడం, కచ్చితంగా హెల్మెట్ వినియోగంపై వాహనాదారులను మరింత చైతన్యపర్చడాన్ని ఉద్యమంగా ముందుకు తీసుకు రావాలని సీపీ సాయి చైతన్యను జిల్లా వాసులు కోరుతున్నారు.

దాడులతో బట్టబయలు..
జిల్లా కేంద్రంలో తిరుమల టాకీస్ రోడ్డు, నెహ్రూ చౌక్, గాంధీ చౌక్, బోధన్ రోడ్డు, అర్సపల్లి, వినాయక్‌నగర్‌లో హెల్మెట్ దుకాణాలున్నాయి. వీటిల్లో అడపాదడపా దాడులు నిర్వహిస్తే హెల్మెట్ల బాగోతం బట్టబయలవుతుందని ప్రజలు కోరుతున్నారు. బోధన్, ఆర్మూర్ పట్టణాల్లోనూ విచ్చలవిడిగా అమ్మకాలు కొనసాగుతున్నాయి. వీటిల్లో ఐఎస్ఐ ప్రమాణాలతో కూడినవి లేవన్నది ప్రధాన ఆరోపణ.

విచ్చలవిడిగా నకిలీ అమ్మకాలు..
నిజామాబాద్ మార్కెట్లో నాణ్యమైన హెల్మెట్లు లభించడం లేదు. ఆటో మొబైల్ కంపెనీల్లోనూ మోసాలు కనిపిస్తున్నాయి. ప్రైవేటు దుకాణాల్లో నాణ్యమైన హెల్మెట్లు పత్తాలేకుండా పోయా యి. పోలీసుల జరిమానాల భయంతో గ్రామీ ణ ప్రాంతాల నుంచి వస్తున్నవారు శిరస్త్రాణాలను ఎక్కువగా కొనుగోలు చేస్తున్నారు. కొత్త బైక్‌లను కొన్నప్పుడు ఇచ్చే హెల్మెట్లు నాణ్యంగా, ఐఎస్ఐ మార్క్ ముద్రితంగా కొన్ని మాత్రమే ఉంటున్నాయి. మిగితావి నాణ్యమైనవి లేకపోవడంపై వాహనాదారులు ఇబ్బంది పడుతున్నారు. తక్కువ క్వాలిటీ కలిగిన హెల్మెట్లను అధిక ధరలకు విక్రయిస్తూ పెద్ద ఎత్తున సొమ్ము చేసుకుంటున్న వ్యాపారులపై పోలీసులు కన్నెత్తి చూడడం లేదు.



ఉమ్మడి జిల్లాలో భక్తిశ్రద్ధలతో శ్రీరామ నవమి వేడుకలు
కిటకిటలాడిన రామాలయాలు
కొనసాగిన ప్రత్యేక పూజలు, అన్నదానాలు
పోచంపాడ్‌లో పట్టువస్త్రాలు సమర్పించిన మాజీ మంత్రి వేముల

కమనీయం.. రాములోరి కల్యాణం

ఉమ్మడి జిల్లాలో ఆదివారం శ్రీరామ నవమి పర్వదినాన్ని భక్తిశ్రద్ధలతో జరుపుకొన్నారు. ఉదయం నుంచే రామాలయాలకు భక్తులు పోటెత్తారు. శ్రీరామ నవమి వేడుకల్లో భాగంగా వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య సీతారాముల కల్యాణోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని భిల్లా రఘునాథాలయం, సుభాష్‌నగర్ రామాలయం, బ్రహ్మపురి పెద్దరాంమందిరం, మాధవ్‌నగర్, న్యాల్‌కల్‌రోడ్‌లోని కోదండ రామాలయం, జెండా బాలాజీ మందిరం, కామారెడ్డి జిల్లా కేంద్రంలోని రామాలయంతోపాటు పలు ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఆలయ కమిటీల ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. పోచంపాడ్‌లోని కోదండ రామాలయంలో మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి దంపతులు పట్టువస్త్రాలను సమర్పించారు. అనంతరం ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.

–సుభాష్‌నగర్, ఏప్రిల్ 6

పోచంపాడ్ రామాలయంలో స్వామివారికి సమర్పించేందుకు పట్టువస్త్రాలను తీసుకెళ్తున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి దంపతులు

మంచం పట్టిన దౌల్తాపూర్

కీళ్లు, ఒళ్లు నొప్పులతో బాధపడుతున్న గ్రామస్తులు
రోజురోజుకూ పెరుగుతున్న బాధితుల సంఖ్య
15 రోజులైనా పట్టించుకోని ఆరోగ్య శాఖాధికారులు

కీళ్ల నొప్పులతో బాధపడుతున్న ఓ మహిళ



బిచ్కుంద, ఏప్రిల్ 6: మండలంలోని దౌల్తాపూర్ గ్రామం మంచం పట్టింది.కొన్నిరోజులుగా గ్రామస్తులు మోకాళ్లు, కీళ్లు, ఒళ్లు నొప్పులతో బాధపడుతున్నారు. గ్రామంలో సుమారు 120 కుటుంబాలు నివాసం ఉంటున్నాయి. 15 రోజుల క్రితం ఇద్దరితో మొదలైన బాధితుల సంఖ్య ఇప్పటివరకు 40 మందికి చేరింది. ఇందులో కొందరికి రక్తంలోని ప్లేట్‌లేట్ల సంఖ్య తగ్గినట్లు తెలుస్తోంది. అసలు ఏ వ్యాధి సోకిందోనని ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వ దవాఖాన వెళ్తే పరీక్షలు నిర్వహించకుండా కేవలం మాత్రలు ఇచ్చి పంపించారని వాపోతున్నారు. దీంతో గ్రామస్తులు స్థానిక ఆర్ఎంపీలను ఆశ్రయిస్తున్నారు. ఆర్థిక స్థోమత ఉన్నవారు మహారాష్ట్రలోని దెగ్లూర్, బాన్సువాడ, నిజామాబాద్‌కు వెళ్లి వైద్యం చేయించుకుంటున్నారు. గ్రామస్తులు అనారోగ్యం బారిన పడ్డారని తెలిసినా అధికారులు గ్రామం వైపు కన్నెత్తి చూడడంలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. ఈ విషయమై పుల్కల్ పీహెచ్‌సీ డాక్టర్ సమద్‌ను వివరణ కోరగా గ్రామస్తులు అనారోగ్యం బారిన పడినట్లు తన దృష్టికి రాలేదని తెలిపారు.సోమవారం తమ సిబ్బందితో కలిసి గ్రామంలో వైద్య పరీక్షలు నిర్వహించి, మందులను అందజేస్తామని పేర్కొన్నారు.

గ్లూకోజ్ పెట్టమంటే గోలీలిచ్చిండ్రు

నేను కూడా మోకాళ్లు, కీళ్ల నొప్పులతో బాధపడుతున్న. నా మాదిరిగా మా ఊరిలో చాలా మంది బాధ పడుతున్నరు. సర్కారు దవఖానకుపోయి గుల్‌కోజ్ పెట్టమంటే గోలీలు ఇచ్చి పంపించిన్రు. అధికారులు స్పందించి మాఊరిలో క్యాంపు ఏర్పాటు చేయాలి.

-హన్మంత్ రావు పటేల్, గ్రామస్తుడు

ప్రపంచ ఆరోగ్య దినోత్సవ శుభాకాంక్షలు

వరల్డ్ హెల్త్ డే శుభాకాంక్షలు
వైద్య సేవలందిస్తున్న వైద్యులందరికి వరల్డ్ హెల్త్ డే శుభాకాంక్షలు...
డా॥ శైలజ సందీప్ M.B.B.S., D.G.O.
వరుణి హాస్పిటల్
కో-ఆపరేటివ్ సొసైటీ బిల్డింగ్ పోలీస్ స్టేషన్ ప్రక్కన, బోధన్

వరల్డ్ హెల్త్ డే శుభాకాంక్షలు
ఉత్తర తెలంగాణలో అత్యాధునిక సదుపాయాలు గల మెడికల్ & సర్జికల్ గాస్ట్రో సెంటర్
డా॥ యం.శ్రీనివాస్ M.D. DM Gastro (Osm) కన్సల్టెంట్ గాస్ట్రో ఎంటరాలజిస్ట్ & హెపటాలజిస్ట్
డా॥ యన్.సంతోష్ MBBS, M.D. Gen.Medicine (Cmc) కన్సల్టెంట్ జనరల్ మెడిసిన్ & డయాబెటాలజిస్ట్
రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు రీఎంబర్స్‌మెంట్స్, మరియు స్టార్ హెల్త్ మొదలగు ఇన్సూరెన్స్ కంపెనీలకు క్యాషలెస్ సౌకర్యం కలదు.
Facilities Available : Video UGI Endoscopy, Video Colonoscopy, Therapuetic Endoscopy, ERCP, Laparoscopy Surgeries
24 గంటలు ఎమర్జెన్సీ సౌకర్యం కలదు.
శ్రీనివాస్ గాస్ట్రో & లివర్ కేర్ హాస్పిటల్
Old MRO ఆఫీస్ ప్రక్కన, Old DEO ఆఫీస్ మరియు సెంట్రల్ లైబ్రరీ ఎదురుగా, ఖలీల్‌వాడి, నిజామాబాద్. ఫోన్: 08462-220579, Cell: 95426 44242.

శ్రీలక్ష్మి కార్తీక్ ఆంకో హాస్పిటల్
డా॥ సుభాష్ ENT హాస్పిటల్ ఎదురుగా, ఖలీల్‌వాడి, నిజామాబాద్ Ph:08462-351741, 9052321423
శాలిని హార్ట్ హాస్పిటల్
డా॥ సుభాష్ ENT హాస్పిటల్ (గ్రౌండ్ ఫ్లోర్) ఖలీల్‌వాడి, నిజామాబాద్ Ph: 08462-256666
వరల్డ్ హెల్త్ డే శుభాకాంక్షలు
డా॥ కార్తీక్ కూరపాటి M.S.FMAS, DNB, Surgical Oncology Yashoda Hospital Fellow in Robotic Surgery, Rosewell Park Cancer Institute, Newyork, USA Cancer Surgeon
డా॥ కల్యాణ్ కూరపాటి MD.(Gen Medicine), D.M (Cardiology), Osmania USCE Buffalo General Hospital, Newyork (USA)

వరల్డ్ హెల్త్ డే శుభాకాంక్షలు
చర్మ, సుఖ, లెప్రసీ, కాస్మెటాలజి, ఎలర్జి వ్యాధుల నిపుణులు మరియు సెక్స్ సలహాదారుడు, Ex. మెడికల్ ఆఫీసర్ N.S.F/సివిల్ అసిస్టెంట్ సర్జన్
Dr.SHYAM SUNDER SKIN CLINIC SKIN SPECIALIST
డా॥ సి.శ్యాంసుందర్ MBBS, DD, FCGP (Delhi) Skin Specialist Cell: 9848118027, Regd No. 12108 President:LION SAHARA (2021-2022) Nzb
సంప్రదించు వేళలు: 9.30 to 8 PM Cell:9849254612
H.No.5-5-27, J.J. రెడ్డి దవాఖాన ఎదురుగా ఖలీల్‌వాడి, నిజామాబాద్, సెల్: 93999 30897

బండారి గ్రూప్ వరల్డ్ హెల్త్ డే శుభాకాంక్షలు
విజయలక్ష్మి హాస్పిటల్
లాపరోస్కోపి, సంతాన సాఫల్య కేంద్రము & ప్రసూతి, స్త్రీ వైద్యశాల
డా॥ బండారి సుజాత M.D., D.G.O
ప్రసూతి, స్త్రీవైద్య నిపుణులు, అడ్వాన్స్‌డ్ ఇన్‌ఫర్టిలిటీ & లాపరోస్కోపీలో ప్రత్యేక శిక్షణ పొందిన వైద్యులు
లేజర్ ద్వారా చికిత్స యొక్క ప్రయోజనాలు: కోత లేకుండా, నొప్పి లేకుండా, మత్తు అవసరం లేకుండా, శస్త్రచికిత్స (సర్జరీ) లేకుండా, మహిళల యొక్క అన్ని సమస్యలకు చికిత్స జర్మన్ లేజర్ ద్వారా అవుతుంది.
లాపరోస్కోపీ ద్వారా అన్ని రకాల శస్త్ర చికిత్సలు చేయబడును అడ్వాన్స్‌డ్ లాపరోస్కోపీ & హిస్టెరోస్కోపీ సౌకర్యం కలదు.
రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఫ్రీ రీఎంబర్స్‌మెంట్ TPA అన్ని CASHLESS ఇన్సూరెన్స్ సౌకర్యం కలదు.
బండారి భోజన్న మేనేజింగ్ డైరెక్టర్, సెల్: 98480 66832
నిజామాబాద్. ఫోన్: 08462-253344, సెల్: 8500253344

తక్షి హాస్పిటల్
Hope Lives here.....
24/7 Emergency Services
డా॥ మౌనిక రాచకొండ MBBS (Gandhi), DCH (Niloufer) Children Specialist
డా॥ కల్పన రాచకొండ MBBS DGO Ladies & Infertility Specialist
CASHLESS HEALTH INSURANCE
STATE REIMBURSEMENT AVAILABLE
అందుబాటులో ఉన్న విభాగాలు
గైనకాలజీ మరియు ప్రసూతి శాస్త్రం • పీడియాట్రిక్స్ • జనరల్ సర్జరీ • ENT • పీడియాట్రిక్ సర్జరీ • ప్లాస్టిక్ సర్జరీ • జనరల్ మెడిసిన్ • యూరాలజీ • మాక్సిల్లో ఫేషియల్ సర్జరీ • గ్యాస్ట్రో ఎంటరాలజీ • మెడికల్ అండ్ సర్జికల్ ఆంకాలజీ
యెండల టవర్స్ ఎదురుగా, ప్రగతినగర్, నిజామాబాద్ - 503001, ఫోన్: 08462 -252100, సెల్: 93819 52413

గౌతమి మల్టీస్పెషాలిటీ హాస్పిటల్
బజాజ్ ఎలక్ట్రానిక్స్ ప్రక్కన, బాబాఫైర్స్ ఎదురుగా, పెర్మిట్ రోడ్, ఆర్మూర్
రిజిస్ట్రేషన్ కోసం ఇప్పుడే సంప్రదించండి. 90107 33933
నాల్గవ వార్షికోత్సవం 30 ఏప్రిల్ 2025
సందర్భంగా ఆర్మూర్ మరియు పరిసర ప్రాంత ప్రజలకు అందిస్తున్న సువర్ణ అవకాశం...
కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు
స్పెషల్ ప్యాకేజీ
రిజిస్ట్రేషన్, సర్జరీ చార్జీలు, సర్జన్ ఛార్జీలు, అనస్థీషియా, సర్జరీ మెడిసిన్, బెడ్ ఛార్జీలు, డిశ్చార్జ్ మందులు, లాపరోస్కోపిక్ మరియు కోత సర్జరీ చేయబడును.
ఇప్పుడు కేవలం : ₹15,000/-
ఇప్పుడే రిజిస్ట్రేషన్ చేసుకోండి
ఈ సదుపాయం పరిమిత వ్యవధి మాత్రమే కలదు.
డా॥ గౌతమి రెడ్డి MBBS, DGO (Gandhi) Infertility Specialist Ex- IVF Consultant at Padmaja Fertility స్త్రీ వైద్య నిపుణులు
డా॥ బద్దం రమేష్‌రెడ్డి MBBS (Gandhi) DNB General & Laparoscopic Surgeon

వరల్డ్ హెల్త్ డే శుభాకాంక్షలు
ఈ ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా, ఆరోగ్యకరమైన ప్రపంచం పట్ల మన నిబద్ధతను పునరుద్ఘాటిద్దాం. కలిసి పనిచేయడం, అవగాహన పెంచడం మరియు స్పృహతో కూడిన ఎంపికలు చేసుకోవడం ద్వారా, అందరికీ నాణ్యమైన ఆరోగ్య సంరక్షణ అందుబాటులో ఉండే భవిష్యత్తు వైపు మనం ముందుకు సాగవచ్చు. ఆరోగ్యంగా ఉండండి, సురక్షితంగా ఉండండి!
ప్రపంచ ఆరోగ్య దినోత్సవ శుభాకాంక్షలు
We thank all the Doctors who work towards improving the lives of their patients and communities
HAPPY WORLD HEALTH DAY
MANORAMA SUPER SPECIALITY HOSPITAL
Saraswathi Nagar, Hyderabad Road, Nizamabad, Cell:83416 91913, 99480 09966